రోడ్డు ప్రమాదంలో ఆర్ఐ దుర్మరణం

విశాలాంధ్ర-తొండూరు: రోడ్డు ప్రమాదంలో ఆర్ఐ దుర్మరణం చెందిన సంఘటన తొండూరు మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తొండూరు తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా కుమారి పనిచేస్తోంది. విధుల నిర్వహణ అనంతరం ఆమె 7 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి బైక్ పై పులివెందులకు బయలుదేరింది. మార్గమధ్యంలో మదూరు సమీప ప్రాంతంలో లారీని ఓవర్టేక్ చేయడంలో బైకు అదుపుతప్పి కింద పడింది. దీంతో కుమారి లారీ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం, 9 డిసెంబర్ 2025 | 8 పేజీలు

ఎన్నాళ్లీ ఎదురుచూపులు

- సబ్సిడీ రుణాల పథకం అటకెక్కనుందా? - రుణాల కోసంఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత

విశాలాంధ్ర-అట్లూరు: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పుకొచ్చింది. దీనిలో భాగంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ తదితర కార్పొరేషన్ల పేరిట దరఖాస్తులను ఆహ్వానించి పట్టణాలలో మున్సిపాలిటీలకు, గ్రామాలలో అయితే మండల పరిషత్ కార్యాలయాలకు ఆన్లైన్ చేసిన తర్వాత అందచేయాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేర నిరుద్యోగ యువత ఎంతో ఆశలు పెంచుకొని దరఖాస్తులు ఆన్లైన్ చేసి మున్సిపాలిటీలకు, మండల పరిషత్ కార్యాలయాలకు అందజేశారు. దీనికి గాను మార్చి 25వ తేదీని చివరి తేదీన ప్రకటించారు. గడువులోపల దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను అందజేశారు. అనంతరం మున్సిపాలిటీలలో కమిషనర్లు, గ్రామానికి సంబంధించి మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీవోలు దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఈ దరఖాస్తులను సంబంధిత బ్యాంకులకు పంపించారు. ఎక్కడ వరకు బాగానే ఉంది ఆ తర్వాత దరఖాస్తుదారులు తాము ఎంచుకున్న బ్యాంకులకు దరఖాస్తుల వెళ్లడంతో బ్యాంకులు చుట్టూ ప్రదక్షణ చేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో బ్యాంకులు ఇవ్వడానికి రుణాలు ఇవ్వడాన్ని పెండింగ్లో పెట్టింది. ఆ తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ వర్గాల నుంచి దరఖా స్తులను ఆహ్వానించి వాటిని స్వీకరించారు. ఎలా మొత్తం అన్ని కార్పొరేషన్ నుంచి దరఖాస్తులు స్థానిక సంస్థల ద్వారా బ్యాంకులకు చేరాయి గాని రుణాల మంజూరుకు నోచుకోక బ్యాంకుల వద్ద దరఖాస్తులు ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో కార్పొరేషన్ల అధికారులను ఆరా తీస్తే సబ్సిడీ విష యంలో కార్పొరేషన్ల విషయంలో కొంతమేర తేడా ఉండడంతో రుణాల ప్రక్రియను ప్రభుత్వం నిలిపి వేసిందని, త్వరలోనే ప్రభుత్వ నుంచి అనుమతి వస్తుందని చెబుతున్నట్లు సమాచారం. ఎంతో చేస్తుందని ఊహించి.. వైకాపా ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరల మనకి మంచి రోజులు వచ్చాయని నీరు ద్యోగ యువత చాలామంది భావించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రుణాలకు బదులు కులాల పేరిట సంవత్సరానికి 15000 చొప్పున లబ్దిదారులకు ఖాతాలో వేస్తూ వచ్చారు. అయితే ప్రభుత్వం వచ్చిన తర్వాత 50 శాతం సబ్సిడీతో బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని, ఈ సొమ్ముతో చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకుని నిరుద్యోగ యువత ఉపాధి పొందుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆరాటేం ఘణం.. ఆచరణ శూన్యం అన్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని నిరుద్యోగ యువత దుమ్మెత్తి పోస్తోంది. అదేవిధంగా సబ్సిడీ రుణాల కోసం వ్యక్తిగత వయస్సు 60సంవత్సరాలుగా ప్రభుత్వం నిర?యించడంతో పేద మధ్యతరగతి వర్గాల ప్రజలు కూడా ఈ రుణాలపై ఆశలు పెంచుకుని దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం,

అధికారులు ప్రకటించిన లక్ష్యాలకు పదింతలకు పైగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. ఈ నేపథ్యంలో దరఖాస్తు దారుల ఆశలపై కూటమి ప్రభుత్వం నీళు చల్లినట్లు అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీ రుణాల విషయమై త్వరితగతిని నిర్ణయం తీసుకుంటే తమ ఉపాధి అవకాశాలు మెరు గుపడతాయని రుణాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అర్జీదారులు సంతృప్తి చెందాలి

- నాణ్యమైన పరిష్కారం చూపాలి - కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. జెసీ అదితిసింగ్‌తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండాచూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. జడ్పీ సిఈఓ ఓబులమ్మ, డిఆర్‌డిఏ, మెప్మా పి.డిలు. జి.రాజ్యలక్ష్మి, కిరణ్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ కన్నెర్ర

- సచివాలయ ఉద్యోగుల్లో వణుకు
- ప్రతొక్కరిలోనూ సస్పెన్షన్ కలవరమే
- అలసత్వమే.. చర్యలకు కారణం
- సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అత్యంత వేగవంతంగా చేరవేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను రూపొందించింది. అందులో భాగంగా సచివాలయ సిబ్బందిని నియమించారు. సరిగ్గా ఐదేళ్లైనా గడవకనే అవినీతి, అలసత్వ దోరణి ఒంటపట్టించుకున్న ఉద్యోగులు ప్రజా సేవకు మొండిచేయి చూపుతుండడం తేటతెల్లమవుతోంది. అనేక మార్లు ఉన్నతాధికారుల నుంచి హెచ్చరికలు వస్తున్న లెక్కచేయక అలసత్వంగా వ్యవహరించారు. కలెక్టరేట్‌లో ప్రతి వారం నిర్వహించే పీజీఆర్ఎస్‌లో పలు ఫిర్యాదులు అందాయి. క్షేత్ర స్థాయి విచారణకు ఆదేశించిన కలెక్టర్ పలు ఆరోపణలు, ఫిర్యాదులు పరిశీలనలో అలసత్వం నిరూపితమైంది. అందులో భాగంగా కడప నగరంలోని సరోజినీ నగర్ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీపై కలెక్టర్ చర్యలకు ఉపక్రమించారు. సెక్రటరీని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో నగరంలోని వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందిలో కలవరం మొదలైంది. సెస్పెన్షన్ వణుకుతో అలజడి రేగుతోంది. ఇన్నాళ్లూ పనితీరులో అలసత్వం, విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు హడలిపోతున్నారు. నగర పరిధిలో పారిశుధ్యం, మురుగు కాలువల నిర్వహణ, వంటి అనేక సమస్యలు పరిష్కారం కాక పలు దఫాలుగా నగర వాసుల నుంచి వినతులు వెల్లువెత్తాయి. కలెక్టర్ సమీక్షా సమావేశంలో సచివాలయాల్లో సేవల డొల్లతనం బయటపడింది. అధికారులు మరింత లోతుగా సమీక్షిస్తే సచివాలయాల్లో ఆలసత్వం వ్యవహరిస్తున్న అధికారులు మరింత మంది అధికారులు వెలుగుచూస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తం మీద సరోజినీ నగర్ వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం ఇప్పుడు సచివాలయ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో ఇలాగే సమీక్షలు నిర్వహిస్తే మరెవరిపై వేటు పడుతుందొనన్న అలజడి సచివాలయ ఉద్యోగుల్లో మొదలైందన్న చర్చ నడుస్తోంది.

రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిగి చెన్నయ్య

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కడప జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తారీఖులలో రెండు రోజుల పాటు జరిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర మహాసభలో రైల్వేకోడూరుకు చెందిన సిగి చెన్నయ్యను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జాతీయ పార్టీకి, రాష్ట్ర పార్టీ కమిటీకి చెన్నయ్య హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి సిద్ధాంతాన్ని చాటుకున్నారు. నాకు ఇచ్చిన భాద్యతను సమర్థవంతంగా పనిచేసి పదవికి న్యాయం చేస్తానన్నారు. చెన్నయ్య మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు అసంఘటిత కార్మికులకు అండగా నిలబడి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తానన్నారు. పేదల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అర్బన్, రూరల్ సిఐలను సన్మానించిన క్షత్రియులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గ సర్కిల్ పరిధిలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అర్బన్ సిఐ చంద్రశేఖర్ (రైల్వేకోడూరు)కు, రూరల్ సిఐ శ్రీనివాసులు (ఓబులవారిపల్లి, చిట్వేల్)కు వారి ఛాంబర్లో సోమవారం క్షత్రియ సంఘం నాయకులు సంగరాజు రవికుమార్ రాజు, దాసరాజు జయప్రకాష్ నారాయణవర్మ, చమర్తి రఘువర్మరాజు (వర్మ),జి కృష్ణంరాజు, సంగరాజు శివరాజు, చంద్రశేఖర్ రాజు తదితరులు సమన్వయంతో కలసి అభినందనలు తెలిపి అనంతరం సిఐ లకు దుశ్శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు.

ఎస్ఐ-2గా జయ రాములు

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణ టు ఎస్సైగా జయరాములు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బద్వేల్ అర్బన్-2 యస్ఐగాపై అధికారుల ఉత్తర్వుల మేరకు రిపోర్ట్ చేయడమైనది. గతంలో కడప జిల్లా అన్నమయ్య జిల్లాలో పని చేశారు సాధారణ బదిలీల్లో భాగంగా బద్వేల్ పట్టణ 2 యస్ ఐ బాధ్యతలు స్వీకరించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో కృషి చేస్తానని తెలిపారు.

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో నూరు శాతం రాయితీ కల్పించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో నూరు శాతం రాయితీ కల్పించాలని అన్నమయ్య జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామరాజు పేర్కొన్నారు. సోమవారం విజయవాడ లోని రాష్ట్ర రోడ్డు రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల బస్సుల్లో ప్రస్తుతం 50% ఉన్న రాయితీని 100శాతానికి పెంచాలని ప్రభుత్వం దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టి జీవనోపాధి కోసం ప్రభుత్వం చేయూత నివ్వాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్పందించి ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ పట్ల కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ద్రృష్టి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి అన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు రంగడు, విజయనగరం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, చిత్తూరు జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మధు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, గంగరాజు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి టిటిడి కల్యాణ మండపాలు

- టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: త్వరలో టిటిడి కల్యాణ మండపాలను అందుబాటులోకి తీసుకువస్తామని టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలోని టిటిడి కల్యాణ మండపాలను సోమవారం ఆయన సందర్శించారు. పులివెందుల టిటిడి కల్యాణ మండపానికి విచ్చేసిన బిజెపి సీనియర్ నాయకుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, టిడిపి తొండూరు మండల కన్వీనర్ శివమోహన్‌రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పాతబడిన టిటిడి కల్యాణ మండపాలను ఆధునీకరిస్తున్నారన్నారు. ఇదే విషయాన్ని శశిభూషణంరెడ్డి, శివమోహన్ రెడ్డిలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన పై విధంగా స్పందించారు. అప్పటికప్పుడే ఆయన ఎన్ఈని సంప్రదించారు. ఆయన మాట్లాడుతూ 30రోజుల లోపు టిటిడి కల్యాణ మండపాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు భానుప్రకాష్‌రెడ్డి తెలిఆరు. పేదలు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు లక్షలాది రూపాయలు చెల్లించి ఫంక్షన్ హాలులో వివాహాలు జరిపించుకోవాలంటే ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టిటిడి కల్యాణ మండపాలను అందుబాటులోకి తెస్తే పేదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయమై చర్చిస్తామన్నారు. ఇక పరకామణి కేసులో వైసిపి అధినేత జగన్ నిందితులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దొంగతనాన్ని చిన్న దొంగతనం అంటూ జగన్ ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పరకామణి కేసులో ఎవరెవరు ఉన్నారోనేది ప్రజలకు తెలసే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఏపీ జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణ కల్పించే దిశగా ఆలోచిస్తామని తెలిపారు. ఆయన వెంట ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీరాములు, బిజెపి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, ఉపేంద్రారెడ్డి, నవీన్‌లు ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సీఎం

- ఎమ్మెల్సీ పిఆర్. నేత జగదీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-మైలవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, పెద్దముడియం మండల పరిశీలకులు జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పెద్దముడియం మండలంలోని ఎన్. కొట్టాలపల్లె, చిన్నముడియం, మండల కేంద్రమైన మైలవరం గ్రామాలలో గ్రామ కమిటీలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, గిరిధర్ రెడ్డి,మండల పరిశీలకులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరం దాటిన ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేయలేని హామీలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వైసిపి నేతలదేనని తెలిపారు. గ్రామ, బూత్ కమిటీలు ఏర్పాటుపై గ్రామాల్లో చురుకైన నాయకులు ఎంపిక కోసం సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని మాయ మాటలు చెప్పే వారికి కాలం చెల్లిందని కష్టపడి పని చేసే వారిని మాత్రమే గుర్తించడం జరుగుతుందని తెలిపారు. వైసీపీ నేతలు కార్యకర్తలు పార్టీ అభివ ృద్ధికి క ృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నేత నారపురెడ్డి మోహన్ రెడ్డి, శివగురివిరెడ్డి, పెద్దముడియం మండలం పరిశీలకులు చిన్న కొమ్మెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నార్జాం పల్లె శివారెడ్డి, దొడియం కిషోర్ కుమార్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అరటి రైతులకు తెగుళ్ల నియంత్రణపై శిక్షణ

విశాలాంధ్ర-లింగాల: మండల పరిధిలోని మురారి చింతల, బోనాల గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో అరటి సాగు చేస్తున్న రైతులకు సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణ, సస్యరక్షణ చర్యలు మరియు గెలల యాజమాన్యం పై శిక్షణా కార్యక్రమం పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు అరటి పరిశోధనా కేంద్రం సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డా. రవీంద్ర కుమార్, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవిచంద్ర బాబులు హాజరయ్యారు.డా. రవీంద్ర కుమార్ మాట్లాడుతూ అరటిలో ఎరువుల వాడకం మొక్కలు నాటిన 20వ రోజు నుంచే ప్రారంభించాలి అని తెలిపారు. మొత్తం ఎరువులలో 80శాతం ఎరువులు 7 నెలల వరకు, మిగతా 20శాతం గెల వేసిన తర్వాత వేయాలని అన్నారు. నీటి నిర్వహణలో మొక్క నాటిన తర్వాత రోజుకు 10 లీటర్లు, పెరుగుదల దశలో 15 నుండి 20 లీటర్లు, వేసవిలో గెల తర్వాత 25నుండి 30 లీటర్లు నీరు అవసరమని వివరించారు. పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ వర్షాల కారణంగా సిగటోక వ్యాప్తి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పిచికారీ చేసిన తర్వాతే మచ్చలు సోకిన ఆకులను తొలగించాలని అన్నారు. వర్షాల తర్వాత యూరియా, పోటాష్ లను డ్రిప్ ద్వారా పంపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి ప్రజలకు భరోసా.. లబ్ధిదారుల కుటుంబాలలో ఆనందం

విశాలాంధ్ర-చిట్వేలి: ప్రజలకు భరోసా నింపుతూ ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ ఉన్న కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేషంగా స్పందన లభిస్తుంది. సోమవారం 24 కుటుంబాలకు సీఎం సహాయ నిధిని అందించేందుకు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కరూపానంద రెడ్డి, సతీమణి వరలక్ష్మి, తనయుడు చిట్వేలి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, చిట్వేల్ మండలం టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, ఉదయం 9 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చిట్వేలి మండలంలో బాధ్యత కుటుంబాలకు ఇంటింటికి వెళ్లి స్వయంగా సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజలకు ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు నిధి అందించడంలో రాష్ట్రంలో రెండవ స్థానాన్ని కైవసం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారి నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే వారి లక్ష్యంగా పాలన సాగుతున్న సందర్భంలో చితికిపోయిన కుటుంబాలకు భరోసాను నింపేందుకు సీఎం సహాయనిది ఎంతగానో దోహత పడిందన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందాన్ని చూసామన్నారు. ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఎక్కడే కానీ బాధ్యతలను పట్టించుకున్న వారే లేకపోయారని గుర్తు చేశారు. సీఎం సహాయనిది చెక్కుల అందుకున్న వారి పూర్తి వివరాలు కె.వి.ఆరపురం గ్రామానికి చెందిన రెడ్డిపక్క సురేంద్రబాబు కు రూ.20000, నాగవరం వడ్డిపల్లి చెందిన తురక కళ్యాణి కు రూ.80689, తిరుమల శెట్టి పల్లె గ్రామానికి చెందిన దాడిశెట్టి వెంకటమ్మ కు రూ.30000, సిద్దారెడ్డిపల్లికి గ్రామానికి చెందిన వెంకట శివారెడ్డి కు రూ.55000, నేతివారిపల్లి గ్రామానికి కి చెందిన వెంకటసుబ్బయ్య కు రూ. 70000, యశోదమ్మ కు రూ.20000, వెంకటరాజు పల్లె గ్రామానికి చెందిన సిద్దేశ్వరమ్మ కు రూ.37205, కుమ్మరిపల్లికి చెందిన సుమిత్ర కు రూ.39205, గట్టుమీద పల్లికి చెందిన ఈశ్వరయ్య కు రూ.93050, ఆనంపల్లికి చెందిన వెంకటేష్ కు రూ.19883, చెర్లోపల్లికి చెందిన చిన్నయ్య కు రూ. 90096, రంగమ్మ కు రూ.20524, మైలపల్లి గొల్లపల్లి చెందిన ఇందిరమ్మకు రూ.25166, చిట్వేల్ పట్టణ కి చెందిన పగడాల ధనమ్మ కు రూ.40541, శంకరయ్య కు రూ.23000, షేక్ మౌలా కు రూ.66211, రాటపల్లి సుకన్య కు రూ.20000, నాగిరెడ్డి శంకరమ్మ కు రూ.50028, మరటపల్లి గ్రామం చెందిన పూజల శ్రీనివాసులు కు రూ.31843, కె.ఎస్ అగ్రహారం గ్రామానికి చెందిన చేతిపట్టు పెంచల్ రెడ్డి కు రూ.32100 లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదాసు నరసింహ, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, ఏదోటి రాజా

నాయుడు, బొంతల నాగేష్, రోళ్ల మోహన,వెంకటరమణ యాదవ్, రంగయ్య యాదవ్, మద్దూరి మన్మధ, వెంకటేష్ నాయుడు, యానాది రాజు, చిరంజీవి, శ్రీనివాసులు, గూడూరు నాగరాజు, నాగయ్య యాదవ్, సుబ్రమణ్యం యాదవ్, నాగేంద్ర, కరుణాకర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటయ్య నాయుడు, మురళి రెడ్డి, వరుణ్ రాజు, బందారు మణి, వెంకటసుబ్బారెడ్డి, మహేష్ రెడ్డి, ఆదినారాయణ, పెద్దం గారి సాయి, పవన్ రాజు, మాదినేని రాజా మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం కేశాపురం గ్రామం, సద్దలగుట్టపల్లి శ్రీ రామ స్వామి దేవాలయన్ని దేవాదాయ శాఖ వారు 30/87 చట్ట ప్రకారం పబ్లికేషన్, రిజిస్ట్రేషన్ చేయుటకు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల అన్నమయ్య జిల్లా దేవాదాయశాఖ అధికారి వారికి, వ్రాత పూర్వకంగా తెలియజేయగలరని శ్రీ సి. శివయ్య ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

తప్పులను ప్రశ్నిస్తే దాడులు చేయడం ఏంటి?

- వైఎస్ఆర్ సీపీ వారిపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎస్పికి వివరించిన వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాధ రెడ్డిలు

విశాలాంధ్ర-రాయచోటి: అధికార పార్టీ తప్పులను ప్రశ్నించిన వారిపై దాడులా చేయడం ఏంటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాయచోటిలో వైసీపీ వర్గీయులపై జరుగుతున్న దాడులపై సోమవారం రాయచోటిలోని ఎస్పి కార్యాలయానికి వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డిలు వెళ్లి ఎస్పి ధీరజ్ కునుబిల్లికి వినతి పత్రం సమర్పించి, పూర్తి విషయాలను వివరించారు. అనంతరం విలేకరులతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం బీసీ నాయకుడు విజయభాస్కర్‌పై జరిగిన పాశవిక దాడి రాయచోటి పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనలపై జిల్లా ఎస్పీకి వివరంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ నేత వండాడి వెంకటేశ్వర్లు ఇంటిపై దాడి, జడ్పిటిసి రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్య ఇంటిపై

దాడి జరిగిందని, అలాగే మైనారిటీ కౌన్సిలర్ల పై దాడులు జరిగాయన్నారు. వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గొంతును అణగదొక్కడానికి బలప్రయోగం చేసుకోవడం ప్రజాస్వామ్య పరాభవమని అన్నారు. ఎస్పీతో జరిగిన సమావేశంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టుగా తెలిపారు. భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి దాడులు చేయాలనే ఆలోచన కూడా రాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దాడులు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన వైసిపి రచ్చబండ కోటిసంతకాలు పూర్తయిన ప్రతులును ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 10వ తేదీన జెండా ఊపి, జిల్లా కేంద్రానికి పంపడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రం నుంచి 15వ తేదీన విజయవాడలోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతులను 17వ తేదీన గవర్నర్‌కు వైసిపి అధినేత జగన్ అందచేయడం జరుగుతుందన్నారు. రాయచోటిలో బిసి నాయకుడు విజయ భాస్కర్ పై జరిగిన దాడిని మాజీ ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులతో కలసి ఎస్పికి పిర్యాదు చేశామని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, గాలివీడు మండల వైఎస్ఆర్ సిపి కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, వైఎస్ఆర్‌సీపీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, గాలివీడు మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

విశాలాంధ్ర–కడప రూరల్: సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటి జాగా కోసం సంవత్సరాలు బడి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన పట్టించుకోని ఎమ్మార్వో రెవిన్యూ సిబ్బంది శనివారం సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి పేదలు గుడిసెలు వేసుకున్న సందర్భంగా రెవిన్యూ సిబ్బంది వీఆర్వో ఆర్ఐలు వచ్చి అభ్యంతరాలు తెలిపి వెళ్లడం జరిగింది అయితే అదే రోజు రాత్రి ఆక్రమణదారులు ట్రాక్టర్లు దోజర్లు పెట్టి వంక పరంబోకు ప్రభుత్వ భూములను చదును చేస్తే వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే రెవెన్యూ అధికారులు కుమ్మక్కై భూ కబ్జాదారులకు వంత. పలుకుతున్నారని అలాకానిపక్షంలో వెంటనే సర్వేర్‌తో ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి అంతా సర్వే చేసి బోర్డులు తాలని అలా కాని పక్షంలో భూ పోరాటానికి తగ్గేది లేదని వారు తెలిపారు. ఎమ్మార్వో బయటకు వచ్చి వెంటనే సర్వేర్‌తో ప్రభుత్వ భూమిని అంతా సర్వే చేసి బోర్డు వేస్తామని అలాగే ఆక్రమణదారులపై కేసులు నమోదు చేస్తామని ఇంటి స్థలాలు పంపిణీ చేస్తామని ఇంకా లబ్ధిదారులు ఉంటే వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం జరిగింది. జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు నియోజకవర్గ సహాయ కార్యదర్శి షావలి పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు దువ్వూరు మండల కార్యదర్శి రవి కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు బాలసుబ్బయ్య వీరయ్య జయరాజు బాలయ్య పుల్లయ్య విజయలక్ష్మి నిజం రామారావు ఓబులమ్మ వందల సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం టీడీపీ ధర్నా

విశాలాంధ్ర-వేముల: వేముల మండలం కే కే కొట్టల గ్రామం వద్ద ఉన్న టెయిలింగ్ పాండ్ వ్యర్థాల వల్ల ఏర్పడిన సమస్యల పరిష్కారం కోసం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థ సారథి రెడ్డి యురేనియం సమీప గ్రామస్థులతో టెయిలింగ్ పాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఏళ్ళ తరబడి యురేనియం వ్యర్థాలతో చుట్టూ పక్కల ఉన్న ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కూడా యురేనియం సంస్థకు చీమ కుట్టినట్టుగా లేదు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయ్ అవి అన్ని పరిష్కారం చేయకుండానే యురేనియం సంస్థ టెయిలింగ్ పాండ్ ఎత్తు పెంచాలి అని చూడడం చాలా దారుణం అని ఆయన పేర్కొన్నారు ఈ టెయిలింగ్ పాండ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్లే ఈ వ్యర్థాలు భూమిలోకి ఇంకి త్రాగునీరు, సాగునీరు కలుషితం అయ్యి ప్రాణాంతకమైనటువంటి వ్యాధులు ప్రబలుతున్న స్త్రీలలో స్త్రీలలో గర్భసంచి సంబంధిత వ్యాధులు ప్రబలి సంతాన భాగ్యం కోల్పోతున్నారని తెలిసినా కూడా యురేనియం సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా బాధ కరం అని తెలిపారు. హీరోయిన్ సంస్థ వారు జిల్లా కలెక్టర్ వారికి వాస్తవాలను తెలుపకుండా అవస్తవాలను తెలుపుతూ ప్రజల దగ్గరికి ఉన్నతాధికారులు ఎవరు రాకుండా చూస్తున్నారని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వారు పరిశీలించి ఇక్కడ పర్యటించి ప్రజల అభిప్రాయాలను సేకరించాలని పార్థ సారథి రెడ్డి జిల్లా కలెక్టర్ వారిని కోరారు. జిల్లా కలెక్టర్ వారు పర్యటించి వాస్తవావాలను పరిశీలించి టెల్లింగ్ పాండ్ చుట్టూ ఉన్నటువంటి గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా ఈ టైలింగ్ పాండ్ విస్తరణ పనులు కేకే కొట్టాల గ్రామస్థులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకెజి వర్తింపు చేస్తూ పునరావాసం కింద పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి అని తెలియ చేశారు.టెయిలింగ్ పాండ్ సమస్యలు పరిష్కరించకుండా ఎత్తు పెంచాలి అనుకుంటే ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది అని పార్థ సారథి రెడ్డి యురేనియం సంస్థ అధికారుల ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ జి చిన్నయ్య వేముల తహసీల్దార్ రెడ్డి లక్ష్మీ ఆర్యే వ్యాలీ సి ఐ ఉలసయ్య వేముల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ పేర్ల శేషారెడ్డి, మబ్బు చింతల పల్లె శ్రీనాథ్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసుధన్ రెడ్డి కే కే కొట్టాల గ్రామస్థులు మబ్బు చింతల పల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసిపిని గ్రామాల వారీగా బలోపేతం చేయాలని

- మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాల వారిగా గ్రామ కమిటీలు పంచాయతీ కమిటీలను మండల కమిటీలు వైసిపిని బలోపేతం చేయాలని వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్యకర్తల మండల కేంద్రంలోని ఆంధ్ర, కర్ణాటక అన్నదాన సత్రంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామస్థాయి మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటీ ద్వారా వైసిపి బలోపేతం చేయాలని రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త ఓ సైనికులాగా పనిచేయాలని పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి వస్తుందని కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయంపై పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లి ప్రతి కార్యకర్తకు అండగా ఉండే విధంగా చూస్తామని వారు తెలిపారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, నేలటూరి సుబ్బారెడ్డి సర్పంచులు ఎంపిటీసీలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు నాయకులు స్టూడెంట్స్ యూనియన్ నాయకులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఎత్తపు సుబ్బారెడ్డి, పసుపులేటి వెంకటేశ్వర్లు పసుపులేటి రామయ్య సుబ్బారెడ్డి రమణారెడ్డి శీలం రామ గురి రెడ్డి, శీలం పెద్దరెడ్డి శివారెడ్డి మనోహర్ ఆచారి రాజా నాయుడు ఆలివర్ జోగయ్య, సోమయ్య బండి సుబ్బరాజు, నరసింహులు పాల్గొన్నారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుంది

- చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి భరోసా ఇచ్చారు. రాఘవరాజుపురం గ్రామపంచాయితీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కేంద్రం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించి న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. అలస్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను పరిష్కరించి అర్జీదారుని సంతృప్తి పరచాలని ఆదేశించారు. నియోజవర్గంలోని అన్ని మండలాల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం రూపానందరెడ్డి కి స్వయంగా బాధితులు వినతిపత్రాలు సమర్పించారు. టిడిపి యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి,జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, మైనార్టీ నాయకులు క్లస్టర్ ఇంఛార్జి మౌలా పఠాన్, పిఎ వేణు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, రాహుల్ రెడ్డి,హెమ్ రాజ్, తిమ్మిశెట్టి పల్లి మణి, పోకల మణి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, రామరాజు, మద్దిన గిరినాయుడు, అకేపాటి సుకుమార్ రెడ్డి, సంగరాజు రవికుమార్ రాజు, యామల శిద్దేశ్వర, మెహతాజ్ బేగం,జిక్రి, సుబ్రమణ్యం నాయుడు, కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

వీఆర్ఏ సమస్యలపై 16న విజయవాడలో మహా ధర్నా

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ఎంతో ప్రతిష్టాత్మమైన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ)లు దశాబ్దాలు కాలంగా ప్రభుత్వాలను నమ్ముకుని గ్రామాలలోని రైతులకు. ప్రజలకు ప్రభుత్వానికి. మధ్య వారధిగా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలు గడిచినా ఎన్ని ప్రభుత్వాలు మారినా వీఆర్ఏ ల జీవితాలలో ఎలాంటి మార్పు లేదు. క్షామం తప్ప సంక్షేమం లేదు. పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉంది. పేరుకు మాత్రం రెవెన్యూ శాఖలో ఉద్యోగం అయినప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో

ఉన్నాము. కార్యక్రమంలో ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీసెస్ అసోసియేషన్ మండల అధ్యక్ష కార్యదర్శులు పొన్నాం చెన్నయ్య బొట్ల నాగసుబ్బయ్య. కర్న, కేశవ. ఆంథ్రూస్. తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ రీల్

ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడితే విజయం తథ్యం

విశాలాంధ్ర–పులివెందుల: ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడితే విజయం తథ్యమని వైసిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలో సోమవారం భవిష్యత్ కార్యాచరణ అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిశోర్, నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్, శేఖర్‌నాయుడు, ఫోటో స్టూడియో నాగేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం కల్పిస్తే అద్భుతాలు

విశాలాంధ్ర–పులివెందుల: దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని మానవత సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సోమవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవయవాలు పనిచేయని ప్రఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అంతరిక్షంలోని కృష్ణ బిలాలపై పరిశోధన చేసి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించారన్నారు. ఉప్పలపాటి భాస్కర్ అందజేసిన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు డాక్టర్ రఘునాథరెడ్డి, సంఘమిత్ర సిరాజుద్దీన్‌కు ఆరుడు గోల్డ్‌స్మిత్ షేక్ మహ్మద్‌రఫీ, విశ్రాంత అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు గోడు పట్టించుకోండి: వైసిపి

విశాలాంధ్ర–పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా అల్లాడుతున్న రైతుల గోడు పట్టించుకోవాలని 32వ వార్డు కౌన్సిలర్ మాలి గంగా మహేశ్వర్‌రెడ్డి వ్యవసాయశాఖ మంత్రికి విన్నవించారు. ఆయన మాట్లాడుతూ ఫసల్ బీమా చేసుకోండి నష్టాన్ని పూడ్చుకోండం టూ భారీ డైలాగులు చెబుతున్నారేకానీ వ్యవసాయ శాఖ కార్యాలయంలో అడిగితే ఫసల్‌బీమా పోర్టల్ ఇంకా ఓపెన్ కాలేదని చెబుతున్నారన్నారు. దీనికి మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీమా గడువు ఈ నెల 15వ చివరి తేదీ అంటున్నారని, అధికారులకు ఫోన్‌చేస్తే పోర్టల్ ఓపెన్ కాలేదంటున్నారని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే వరుస తుపానులతో రైతులు తల్లడిల్లిపోయారన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోర్టల్‌పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే బీమా గడువు కూడా పొడిగించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుర్రంకొండ : వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవ రెడ్డి గుర్రంకొండ టౌన్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ హైస్కూల్‌లను సందర్శించారు. రెండు విద్యాసంస్థల విద్యార్థులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి, మాదకద్రవ్యాలు, బాల్య వివాహాలు, పోక్సో కేసులు, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చట్టపరమైన పరిజ్ఞానం, భద్రతా జాగ్ర త్తలు, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జమీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

అమెరికాలోని డల్లాస్‌లో లోకేష్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

రాష్ట్రంలో అప్పుల్లో అభివ ృద్ధి అదుతం.
రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయం.
కూటమిపాలన చీకటి పాలన...నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి : 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండడం ఖాయమని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి సాధించిందని ,రాష్ట్రం స్పీడ్ కు బ్రాండ్ అని అమెరికాలోని డల్లాస్ లో ఆదివారం టిడిపి నాయకులు లోకేష్ చెప్పడం హాస్యాస్పదం అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. కూటమి పాలనలో 18 నెలలకే ప్రజలకు తలకు బొప్పి కట్టిందని, 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉంటే ప్రజలకు గోచిపాత కూడా మిగలదని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో రాష్ట్రం అప్పుల్లో అద్భుమైన అభివృద్ధి సాధించిందని ,అప్పుల్లో మాత్రము స్పీడుకు బ్రాండ్‌గా మారిందని తులసి రెడ్డి అన్నారు .కేవలం 18 నెలల్లో 2.27 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి కూటమి ప్రభుత్వం ఆల్ టైం రికార్డు సాధించిందని, ఇందుకుగాను ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని తులసి రెడ్డి వ్యంగ్యంగా అన్నారు .ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల్లో దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం 9,322 కోట్ల రూపాయలు అప్పు చేయగా ,అందులో నాలుగోవంతుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 63 052 కోట్ల రూపాయలు అప్పు చేయడం గమనార్హమని తులసి రెడ్డి అన్నారు .కేవలం రాజధాని కోసం 63 వేల ఐదు వందల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసిందని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం విద్యుత్ వినియోగదారుల మీద కూటమి ప్రభుత్వం వీరబాదుడు బాధిందని తులసి రెడ్డి అన్నారు .మండలానికి నాలుగు మద్యం షాపు లు ,40 బెల్ట్ షాపులు అన్న విధంగా మద్యం పాలసీ తయారైంది, ఇంటికి ఒక తాగుబోతును తయారు చేసే విధంగా తయారైంది. కూటమిపాలనలో సంక్షేమ హాస్టళ్ళు సంక్షోభ హాస్టలుగా తయారయ్యాయి .నిధులు లేక సాగునీటి రంగం చతికల పడింది.రాష్ట్రానికి జీవనాడి లాంటి శ్రీశైలం డ్యాంకు ప్రమాదగంటికలు మ్రోగుతున్నాయి .రాష్ట్రంలో రైతులు రగిలిపోతున్నారు. ఉద్యోగులు ఉడికిపోతున్నారు. నిరుద్యోగులు నిరాశతో ఉన్నారు .కూటమిపాలనలో మాటలు కోటలు దాటుతున్నాయి గాని తెడ్డు గడప దాటడం లేదు అన్నట్లుగా ఉంది .ఇప్పటికైనా మాటలు తగ్గించి చేతల్లో పనితనాన్ని చూపించాలని తులసి రెడ్డి హితవు చెప్పారు.

ఎమ్మెల్యే వరదను కలిసిన నూతన ఎస్ఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు 2 టౌన్ ఎస్ఐగా బదిలీపై వచ్చిన మహబూబ్ బాష సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆయన కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద కు బొకే అందజేశారు. అసాంఘిక కార్యక్రమాలు, క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సదా శివయ్య పాల్గొన్నారు.

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుదాం:కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నగర పర్యటనలో భాగంగా 30వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా సెవెన్ రోడ్స్ సర్కిల్, ఓల్డ్ బస్ స్టాండ్, గోకుల్ లాడ్జ్ సర్కిల్, వన్ టౌన్ సర్కిల్ వంటి ప్రధాన కూడళ్లను సందర్శించి, అక్కడ నిర్వహించబడుతున్న సానిటేషన్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సామర్థ్య లోపాలు గమనించిన కమిషనర్ ఎదురైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సానిటేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రధాన రహదారులన్నీ ఉదయం 6 గంటల లోపు శుభ్రం చేయాలని, వీధులలో చెత్త తొలగింపు పనులను వెంటనే చేపట్టాలని సానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ పర్యటనలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, సొదాగిరి రమేష్,సానిటేషన్ ఇన్స్పెక్టర్,సానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

కుక్కలు వెంట పడడంతో
గుడిని ఢీకొని స్కూటర్ రిస్ట్ మృతి

విశాలాంధ్ర-రాయచోటిరూరల్ : రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్‌లో కొత్త పోలీస్ స్టేషన్ ఆవరణంలో అపోలో ఎదురుగా గుడిని ఢీకొని స్కూటర్ రిస్ట్ మృతి చెందినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రాత్రి రెండు గంటల సమయంలో టౌన్ లో నుంచి గాలివీడు రోడ్డు లక్ష్మీపురం కాపురం ఉంటున్న వజీల్ 42 కడప రోడ్డులో ఫర్నిచర్ షాపు ఉండేది దానిని చిత్తూరు రోడ్ లోనికి మారుస్తుండగా మృతుడికి ఆలస్యమైందని అన్న తెలిపినట్లు ట్రాఫిక్ ఎస్ఐ పేర్కొన్నారు. ఫర్నిచర్‌ను పాత షాపు నుండి కొత్త షాపుకు మారుస్తుండగా పనులు ముగించుకొని రాత్రి రెండు గంటల సమయంలో ఇంటికి వెళుతుండగా స్కూటర్ వెనకాల కుక్కలు తరమడంతో చీకట్లో గుడిని ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు.

రైతులకు ఎరువులు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలి

పులివెందుల సహాయ వ్యవసాయ అధికారి ఏవీ ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని ఎరువుల దుకాణదారులురైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని పులివెందుల సహాయ వ్యవసాయ సహాయకులు ఎ.వి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పులివెందుల సహాయ వ్యవసాయ సహాయకులు ముందుగా రికార్డులు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించారు. రికార్డు ప్రకారము వున్న స్టాక్ నిల్వ కూడా పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులను అమ్మరాదని డీలర్లకి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్

భూపేష్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాంప్రసాద్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకారా సంఘాల సమాఖ్య లిమిటెడ్ (ఏ.ఎఫ్.సి.ఓ.ఎఫ్)కు చైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్‌కు పదవి వచ్చేందుకు సహకరించిన జమ్మలమడుగు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డిని సోమవారం టీడీపీ కార్యాలయంలో కలిసి కాశ్మీర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ల నాయకత్వంలో కష్ట పడ్డ ప్రతి ఒక్కరికి న్యాయం జరుగు తుందని నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల డైరెక్టర్లు బెస్త శ్రీనివాసులు, సంజీవ రాయుడు, బాలుడు, బాలు, సురేష్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోపిడీదారులకు వత్తాసు పలకడం జగన్ కే చెల్లు :టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పరకామణిలో గల దేవాలయంలో అక్కడ పనిచేస్తున్న ఈఓ భక్తులు దేవుడికి ఇచ్చిన సొమ్మును దొంగతనం చేస్తే అలాంటి దోపిడీదారులకు అది చిన్న తప్పిదమని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి విమర్శించారు. సోమవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లింగారెడ్డి మాట్లాడుతూ భక్తులు దేవునికి భక్తి పూర్వకంగా ఇచ్చే నగదు, బంగారం, వెండి తదితర ఆస్తులను సంరక్షణగా ఉండాల్సిన ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరే భక్తులు దేవుడికిచ్చిన వెండిని దొంగతనంగా తీసుకు వెళుతుండగా భక్తులు అడ్డుకోవడం, ఉన్నతాధికారులకు తెలపడంతో చర్యలు తీసుకున్నారన్నారు. ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అది చిన్న తప్పిదమని ఎలా మాట్లాడ గలుగుతారన్నారు. కల్తీ మద్యం కేసులో పట్టుబడ్డ నిందుకల్తీ మద్యం కేసులో పట్టుబడ్డ నిందితులను వెనుక వేసుకు రావడం ఒక్క జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు విషయంలో కూడా జగన్ మోహన్ రెడ్డి రెండు నాలుకల ధోరణిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో రైతులకేమి చేసింది లేదని ఎద్దేవా చేశారు. గడిచిన జగన్ పాలనలో రాష్ట్రంలో అసాంఘిక కార్యక్రమాలు పెరిగి పోయాయని, గంజాయి రాష్ట్రంగా చేసిన ఘనత జగన్ కే చెల్లు అన్నారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ అధ్యక్షులు షామీర్ భాష, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి టప్పా మహబూబ్ బాషాలు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : సకార శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం పట్ట ణంలోని కడప జిల్లా సహ కార కేంద్ర బ్యాంక్ ఎదుట ఉద్యోగులు ధర్నా కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డిబాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు మా ట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు ఈనెల 6వ తేదీ నుండి ఆందోళన కార్యక్రమాలు చెప్పటం ఉన్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 36 ను పూర్తిగా వెంటనే అమలు చేయాలని , డిఎల్ఎఫ్ ఏర్పాటు చేసి జీతభత్యాలు చెల్లించాలని కోరారు. 2019, 2024 వేతన సవరణలు పెండింగ్లో ఉన్న కారణంగా వాటిని సవరించి మధ్యంతర భృతిని ఇవ్వాలన్నారు. 2019 తరువాత జాయిన్ అయిన వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. గ్రాడ్యుటీ చట్టాన్ని చేసి చట్టప్రకారం చెల్లింపులు చేయాలి. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలి. 5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమా కల్పించాలి. ఎవరైనా ఉద్యోగి సర్వీస్ లో ఉన్నపుడు మరణించినపుడు 20 లక్షలు భీమా విధానం కల్పించి కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించని పక్షంలో ఈ నెల 16న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు 29న చలో విజయవాడ కార్యక్రమం ఉంటుందన్నారు. జనవరి 5 నుంచి అన్ని జిల్లాల ఉద్యోగుల ఆందోళన లు పూర్తయ్య వరకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. జిల్లాల నిరాహార రిలే నిరాహార దీక్షలు పూర్తయినంత అనంతరం ఆమరణ నిరాహార దీక్షలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రాయచోటి బ్రాంచ్ పరిధిలోని సంఘాల సిబ్బంది, సుండుపల్లి తిమ్మసముద్రం ప్యాక్స్ సంఘం సిబ్బందిలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కు ఏపీ ప్యాక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుప్పం రెడ్డిబాబు, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల ఆంజనేయులు, రాష్ట్ర కమిటీ సభ్యులు సాబ్ జాన్, అన్నమయ్య జిల్లా కన్వీనర్ జాఫర్ వలి, సంఘ సిబ్బంది వీర శేఖర్ రాజు, రాఘవేందర్ రెడ్డి,సాయి, వీరభద్ర స్వామి ,నరేష్, అన్సర్ , హరినాథ్, ఇందాద్, రవికుమార్, భూపాల్ ,మురుగన్ రాజు, చంద్రశేఖర్, సాయి ,జేడీ లక్ష్మీనారాయణ, నాగముని శ్రీరాములు, శ్రీను, వెంకటరమణ, నరసింహులు, మదన వేణి, తదితరు లు పాల్గొన్నారు. ఈ నిరసన కు బ్రాంచ్ మేనేజర్ అయిన గంగాధర్, సూపెర్వైసర్ ప్రదీప్ రెడ్డి తమ సంఘీభావం తెలుపారు.

మండల సమైక్య వీఓఏలకు శిక్షణ

విశాలాంధ్ర-బద్వేలు : బద్వేల్ మండల సమాఖ్య విఓఏలకు జెండర్‌పై శిక్షణ సోమవారం స్థానిక వెలుగు ఆఫీసు కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీవో దుంపల మల్లీశ్వరి మహిళలకు నేటి సమాజంలో జరుగుతున్న వివక్ష గురించి వివరిస్తూ మహిళలు పురుషులు ఇద్దరు కూడా సమానమని ఎవరు ఎక్కువ కాదు ఒకరు తక్కువ కాదన్నారు. మండల ఏపియం శైలజాదేవి మహిళా పోలీసు అంగన్వాడీ కార్యకర్తలు సిసిలు ఎల్‌సీసీసీ శ్రీనివాసులు విఓఏలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి

తిప్పలూరులో క్షయ పై అవగాహన ర్యాలీ

81 మందికి ఉచితంగా గళ్ళ,రక్తపరీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: సమిష్టి కృషితోనే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి అన్నారు. భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో, పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో మండలంలోని తిప్పలూరు ఎంపిపి పాఠశాలలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా అవగాహన,ర్యాలీ నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరంతో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించారు. పెయిడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం క్షయవ్యాధి సోకిందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, జ్యోత్స్నలు మాట్లాడుతూ గర్భధారణ సమయంలో క్షయ వ్యాధి వలన ప్రసిద్ధి సమస్యలు రావచ్చని తెలిపారు. భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో, పెయిడ్ సంస్థ వారు ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం తిప్పలూరు పురవీధుల గుండా మహిళలు, విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నినాదాలు చేస్తూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. నల్లింగాయపల్లె డిఏవి విద్యా మందిర్ విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించారు. కోలాటం గురువు సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి.192 మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరు కాగా 85 మందికి గళ్ళ, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలను ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు టానిక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ సి. ఎస్.ఆర్ ఇంచార్జ్ డి.మదన్ రెడ్డి,

హెల్త్ సూపర్వైజర్లు ఓబులేసు, సునీల్,సిహెచ్ఓ లు మస్తాన్ వల్లి, లక్ష్మీ ప్రసన్న హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల, ఏఎన్ఎం శేషమ్మ, ఆశా కార్యకర్తలు, పెయిడ్ సంస్థ సిబ్బంది ఆది,రాజా రెడ్డి,ల్యాబ్ టెక్నీషియన్లు ప్రేమ్, భార్గవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వంక గడ్డ హరిజనవాడ సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మద్దిలేవుల లోని వంకగడ్డ హరిజనవాడ సమస్య ల్లో ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఒంకగడ్డ హరిజనవాడకు వెళ్లి సమస్యలపై దృష్టి సారించారు. మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్,మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి,బాబుల్ రెడ్డి,రాష్ట్ర బీసీ కార్యనిర్వాహణ కార్యదర్శి శంకరపు జయరాం, జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఓబులేసు,గన్మెన్‌రాజు, కావలిఆంజనేయులు,యాగంటి సుధీర్, సర్పం చ్ లక్ష్మి నారాయణ, కేశవులు, చెల్లు శ్రీనివాసులు, చిన్న గంగయ్య, బోనాల ధన, మళ్ళీ, పక్కిరయ్య, డీలర్ అమీర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపి కార్యకర్తల బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరు స్థానిక 8వ వార్డులో వైఎస్ఆర్సిపి కార్యకర్తల రచ్చ బండ సమావేశాన్ని ఏర్పాటుచేసిన 8 వార్డ్ ఇంచార్జ్ మూలే భరత్ రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురాంరెడ్డి కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త మున్సిపాలిటీ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. మున్సిపాలిటీలో ఉన్న 24 వార్డ్‌లకు సంబందించి ప్రతి ప్రతి వార్డులో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనే వారి వివరాలను నమోదు చేసి డేటాను అధిష్టానానికి పంపించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కేపీ లింగన్న, న్యాయవాది జ్వాల నరసింహ శర్మ,మున్సిపల్ వైస్ చైర్మన్ చాపల షరీఫ్, 8 వార్డు కౌన్సిలర్ మూలే రేణుక రెడ్డి,సోద్దల సురేష్, పిల్లి నాగయ్య, భూమిరెడ్డి రఘు రామయ్య మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దవటం మండలాన్ని కడపలోనే కొనసాగించాలి

రేపు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాలని పిలుపు

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలాన్ని కడపలోనే కొనసాగించాలని సిద్దవటం మండల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం జేఏసీ నాయకులు నిరసన తెలిపారు. మంగళవారం సిద్దవటం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, దుకాణాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించాలని పిలుపు నిచ్చారు. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వున్నప్పటికీ కడప నగరానికి అత్యంత సమీపంలో వున్న విషయం తెలిసిందేనన్నారు. కడప రెవెన్యూ డివిజన్ పరిధిలో వున్నటువంటి సిద్ధవటం మండలాన్ని రాజంపేట రెవెన్యూ డివిజన్, అన్నమయ్య జిల్లా కేంద్రం (రాయచోటి హెడ్ క్వార్టర్)కి కలుపుతున్నట్లు కలెక్టరు రాజపత్రం విడుదల చేశారన్నారు. ఇదే జరిగితే సిద్దవటం మండల ప్రజల భావితరాల భవిష్యత్తుకు అన్యాయం, అసౌకర్యం కల్పించినవారవుతారన్నారు. కార్పొరేషన్ క్రొత్తగా ఏర్పడిన సమయంలో లింగంపల్లి పంచాయతీ, టక్కోలు పంచాయతీ, మాచుపల్లె పంచాయతీ ఈ మూడు పంచాయతీలను కార్పొరేషన్లో చేర్చాలని ప్రతిపాదనలు కూడా జరిగాయని, మరలా ఆ ప్రతిపాదనను విరమించుకున్నారన్నారు. తమ ఆవేదనను మన్నించి మా సిద్ధవటం మండల ప్రజల మనోభావాలను, విన్నపములను మన్నించి, సిద్ధవటం మండలాన్ని వై.యస్.ఆర్. కడప జిల్లాలోనే కొనసాగేటట్లు ప్రత్యేక దృష్టి సారించి సిద్దవటం మండల ప్రజలకు న్యాయం చేయగలరని సవిన యముగా వేడుకుంటున్నామని జేఏసీ నాయకులు తహసీల్దార్‌కు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు.

మార్కెట్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక తాత్కాలిక కూరగాయల మార్కెట్‌లో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి పర్యటించి షాపులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యాపారస్తులకు ఆదేశించారు. అలాగే మార్కెట్‌లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ శుభ్రం చేయవలసిందిగా సంబంధించిన శానిటరీ ఇన్స్ స్పెక్టర్ సుబ్బరాయుడును ఆదేశించారు. అదే విధంగా మార్కెట్ బయట వాహనాలు అడ్డం పెట్టడం జరిగిందని, అక్కడ అంతరాయం లేకుండా చూడాలని సంబంధించి ఏసీపి నాగరాజుకు ఆదేశించారు. అలాగే మునిసిపల్ అనిబిసెంట్ హై స్కూల్ గ్రౌండ్‌లో మహిళా జిమ్ సామాగ్రిలు విరిగి పోయాయని స్థానిక ప్రజలు సమస్య తెలపగా అక్కడ పర్యటించి మరమ్మతులు చేయించవలసిందిగా సంబంధించిన మున్సిపల్ ఇంజనీర్ శ్రీనివాసులుకు ఆదేశాలు జారీ చేశారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ మూర్ఖపు చర్య

విశాలాంధ్ర- కొండాపురం : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభుత్వ మూర?పుచర్యగా వైఎస్ఆర్సిపి మండల నాయకులు గండ్లూరు నారాయణరెడ్డి ఆక్షేపించారు.జమ్మలమడుగు వైస్సార్సీపీ సమన్వయకర్త రామ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా సోమవారం గండ్లూరు,ఓబన్నపేట, సీతాపురం గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియచేసారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకొని పేద విద్యార్థులకు వైద్య విద్య,పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రతాప్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, కొండారెడ్డి, వెంకటరామిరెడ్డి, తేజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కడప హజ్ హౌస్ పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా

విశాలాంధ్ర - పులివెందుల : ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ విజయవాడ లో హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ షేక్ హసన్ బాషా సలహా సూచనల మేరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 5వ కమిటీ మీటింగ్ సోమవారం అత్యంత విజయవంతంగా నిర్వహించబడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాజ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా తెలిపారు.ఈ సమావేశంలో హజ్ కమిటీ డైరెక్టర్లు జనాబ్ మహబూబ్ బాషా, జనాబ్ మీరా సాహెబ్ , జనాబ్ మీర్జా అబీద్ హుస్సేన్ , జనాబ్ యన్. బాబా ఫక్రుద్దీన్ , జనాబ్ పఠాన్ ఖాదర్ ఖాన్ , సాహేబా ఎస్. రేష్మా పర్వీన్ , జనాబ్ షేక్ అబ్దుల్ హుస్సేన్ , జనాబా సూరి మన్సూర్ అలీ , జనాబ్ సయ్యద్ షాజి సుల్తాన్ ముసవి , సాహేబా షేక్ జబీన్ అందరూ ఉత్సాహ వాతావరణంలో మీటింగ్ సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే జనాబ్ నసీర్ అహ్మద్ గారు తమ విలువైన సమయాన్ని కేటాయించి, హజ్ సంబంధిత సమస్యలకు తగిన సూచనలు అందిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ప్రభుత్వ ఉపాధ్యాయలకు క్రికెట్ పోటీలు :డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు సిద్ధం

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు మండల స్థాయి క్రికెట్ పోటీలను మండల విద్యాశాఖధికారి వెంకటేష్ నాయక్, రాయవరం హైస్కూల్ హెచ్ఎం అమృనాయక్, మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు ఆరిఫుల్లాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.స్కూల్ అసిస్టెంట్స్ టీమ్,ఎస్‌జిటి,టీచర్స్ టీంలుగా చేశారు. రెండు టీములు హోరాహోరిగా తలపడ్డాయి స్కూల్ అసిస్టెంట్స్ టీం 12 ఓవర్లలో 87 పరుగులు చేయగా ఎస్‌జిటిటీం 66 పరుగులు చేసింది. స్కూల్ అసిస్టెంట్ టీమ్ ఘన విజయం సాధించారు. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ ప్రధానోపాధ్యాయులు నాగరాజ్ నాయక్ గెలుపొందిన టీమ్ కు ప్రోత్సాహకంగా 2116లు ఇవ్వడం జరిగినది.డివిజన్ స్థాయిలో మన మండలం విజయం సాధిస్తే ఐదు వేల నూటా పదహార్లు,జిల్లా స్థాయిలో మన మండలం టీము విజయం సాధిస్తే పదివేల నూటా పదహార్లు మండల ఉపాధ్యాయులకు అందజేస్తామన్నారు. పోటిల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు టీ-షర్ట్స్ లను మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అరిఫుల్లా అందజేయడంతో పాటు ఉపాధ్యాయులు అందరికి మధ్యాహ్నాము భోజనం ఏర్పాటు చేసారు.

టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక..ఆహ్వానించిన బిటెక్

విశాలాంధ్ర- వేంపల్లె : స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో వైసిపి, కాంగ్రెస్ పార్టీల నుండి టిడిపి పార్టీలోకి దాదాపు 50 కుటుంబాలు చేరారు. దీంతో పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఆయా పార్టీల నుండి టిడిపిలోకి చేరిన నాయకులు, కార్యకర్తలు అందరికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సోమవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో వైసీపీ నేతలు కటిక నాగరాజా, అలవలపాడు సంటెన్న, కాంగ్రెస్ నేత ఆరుశేర్ల సుబ్బరాయుడుతో పాటు వారి అనుచరులు టిడిపిలో చేరారు. ఈసందర్భంగా పులివెందుల టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనను చూసి ఆయా పార్టీల నుండి టిడిపిలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల ముస్లిం మైనార్టీ నేతలు పార్టీలో చేరగా ప్రస్తుతం బలిజ సంఘం, వడ్డేర సామాజిక వర్గం పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. కాపు సామాజిక వర్గంకు చెందిన 17వ తేదిన చంద్ర (దిల్ మ్యాగే) అనుచరులు చేరుతున్నట్లు చెప్పారు.ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపికి 10 వేలు మెజార్టీ వస్తుందని చెప్పారు.మదీనాపురం, పక్కీర్ పల్లెలో రోడ్లు వేసేందుకు దాదాపు 1కోటి 20 లక్షలతో ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. పాపాఘ్ని నదికి జిఎన్ఎస్ ఎస్ కాలువ ద్వారా లింక్ చేసి కాలేజి వాగు నుండి నీటి సరఫరా చేసి సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, డైరెక్టర్ గోగుల మల్లికార్జున తో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా చేయడం దుర్మార్గపు చర్య

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-బద్వేలు : కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా చేయడం దుర్మార్గపు చర్య అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి విమర్శించారు.బద్వేల్ పట్టణం జేవీ భవన్‌లో ఏఐటీయూసీ ఏరియా సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగసుబ్బారెడ్డి 1920 అక్టోబర్ 31వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందన్నారు. ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగిందన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారని కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి పరిస్థితికి నెట్టేస్తున్నారన్నారు. దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్ ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి పివి రమణ ఏఐటియుసి బద్వేల్ పట్టణ కార్యదర్శి ఈ నాగేష్ అట్లూరు మండల కార్యదర్శి నిత్య పూజ

పోరుమామిళ్ల మండల కార్యదర్శి పిరయ్య గోపవరం మండల నాయకులు ఓబులేసు మినీ లారీ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ రవీంద్ర సుమో స్టాండ్ అధ్యక్షులు తంబి నాసర్ మరియు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

దొడ్డిపల్లి గయ్యాలి భూమి ఆక్రమణలను అరికట్టండి

విశాలాంధ్ర- పీలేరు : దొడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ గయ్యాలి భూమిపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని మాల మహానాడు ఐక్యవేదిక డిమాండ్ చేశారు. పీలేరు మండలంలో దొడ్డిపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన సర్వే నెం.1414లోని ఎ.1.53 సెంట్లు (దాదాపు ఎ.2.00 సెంట్లు) గల ప్రభుత్వ గయ్యాలి భూమి కొంతమంది వ్యక్తులచే అక్రమంగా ఆక్రమించబడుతుందని ఆరోపించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ ఆధ్వర్యంలో పీలేరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ గయ్యాలి భూమిని అర్హులైన షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెందిన ఈ గయ్యాలి భూమిని రక్షించేందుకు మేము ప్రజలతో కలిసి పోరాడుతాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఎబిఎమ్ఎస్ మండల అధ్యక్షులు యండపల్లి వెంకటరమణ, మాల మహానాడు ఐక్యవేదిక సభ్యులు పల్లం.నారాయణ, గుర్రం.లోకనాదం, జి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవ కేంద్రాలలో వేరుశెనగ పంపిణిలో అవినీతిపై విచారణ

విశాలాంధ్ర- పీలేరు :పీలేరు మండల రైతు సేవ కేంద్రాలలో ప్రభుత్వం ఎస్సీ/ఎస్టీ రైతులకు ఇచ్చిన ఉచిత వేరుశనగ పంపిణిలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ శివకుమార్‌కు మాలమహానాడు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వేరుశెనగ మండలంలోని ఎస్సీ/ఎస్టీ రైతులకు అందలేదు. వేరుశనగ సాగు చేసే ఎస్సీ/ఎస్టీ రైతులకే పంపిణీ చేస్తున్నామన్నారు. వేరుశనగ పంపిణీలో అవినీతికి పాల్పడిన వారిపై జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకోని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవినీతికి పాల్పడిన సిబ్బందిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సిఆర్‌డియస్ అధ్యక్షురాలు కె.రాజమ్మ, సభ్యులు కె.గట్టప్ప, పీలేరు మాల మహానాడు మండల యువత అధ్యక్షులు జెట్టి దుర్గా ప్రసాద్‌లు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్‌లకు జీతాలు విడుదల చేయాలి-బద్దే భాను ప్రకాష్ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు :హాస్టల్ వార్డెన్ లకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లిదళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డి.బి.ఎస్.ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ బీసీ వార్డెన్లు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. ప్రతి వార్డెన్ ఒకటో తేదీనుండి 5వ తేదీ వరకు ఈఎంఐలు పెట్టుకోవడం వల్ల జీతాలు పడకపోవడంతో వారు తీసుకున్న లోన్లు పరంగా చెక్ బౌన్స్‌అవుతున్నాయి.ఒకపక్క బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఐదు ఆరు నెలల నుండి బిల్లులు రాక అవస్థలు గురవుతూ అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారన్నారు. ఏదో జీతం వస్తే కొద్దిగా ఇబ్బందులు తగ్గుతాయని ఉద్దేశంతో ఎదురు చూస్తూ ఉంటే 8వ తేదీ గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ వార్డులకి తక్షణమే జీతాలు అందిం చాలని అధికారులు కోరుతున్నారని అన్నారు.

14న వాజ్‌పేయి విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పెద్దమండెం : తంబళ్లపల్లి బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి ఈనెల 14వ తేదీన మదనపల్లిలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయ్యాలని పిలుపు నిచ్చారు.వాజ్‌పేయి జ్ఞాపకార్థం విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు మదనపల్లికి విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అలాగే మండలంలో ఏవైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ బద్వేల్ పట్టణ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా వెంకటరమణ, ప్రశాంత్

విశాలాంధ్ర - బద్వేల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర కోరారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం జేవి భవనంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కావడం వల్ల పేద విద్యార్థులకు అందని ద్రాక్షల మారిందన్నారు. విద్యార్థులు చదువుకున్నప్పటికీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని పిపిపి భాగస్వామ్యం సరికాదని సీఎం అధికారంలో లేనప్పుడు ఒక మాట వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడటం సిగ్గుచేటన్నారు. బద్వేల్ పట్టణంలో విద్యాసంస్థలలో నెలకొని ఉన్న సమస్యల కోసం ఏఐఎస్ఎఫ్ నాయకులు పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ పీటర్ పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నూతన పట్టణ సమితిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వెంకటరమణ,కార్యదర్శిగా ప్రశాంత్, కోశాధికారిగా చందు, సహాయ కార్యదర్శులుగా వర్మ,జగన్ తరుణ్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, శేషు గోవిందు ఎన్నుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గాలివీడు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కడప అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ విజయభాస్కర్ సూచించారు. సోమవారం గాలివీడు తపాలా కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈకార్యక్రమంలో కడప డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ మునాఫ్,రాయచోటి సబ్ డివిజన్ అధికారి హరినాధ, స్థానిక సిబ్బంది రమణ, సాయి,పవన్ రాజు,నవ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐని కలిసిన మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర- రామాపురం: రామాపురం మండలానికి నూతనంగా సబ్ రామాపురం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధ్యతలు స్వీకరించిన శివ కుమార్ ను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల టిడిపి అధ్యక్షుడు గాలివీడి సురేంద్ర రెడ్డి. ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రామాపురం మండలం కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారి పైనే ఉందని అధిక శాతం ప్రమాదాలు జరుగుతుంటాయని ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలనిఅయన కోరారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆయన వెంట మార్పురి చెన్నకృష్ణారెడ్డి.ఆగ్రో వెంకట్రామిరెడ్డి. దేవదర్శన్ రెడ్డి.గాలివీడు లక్ష్మారెడ్డి. నేరుసుపల్లి సహదేవ రెడ్డి. టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు:మండల కేంద్రంలోని స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు పి.నాగరాజు,వి.శ్రీనివాసులుహాజరయ్యారు.వారు మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించి, ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయులు టి.వెంకటరమణా రెడ్డి, దివ్యాంగ పిల్లలు,వారి తల్లిదండ్రులు, ఐఈఆర్పీలు వి. కలందర్,టి.కృష్ణవేణి పాల్గొన్నారు.

టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : మండల పరిధిలోని స్థానిక అంగడి వీధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వపు ఉపాధ్యాయురాలు స్వరూపారాణి స్టడీ మెటీరియల్‌ను మండల విద్యాశాఖ అధికారి (2) రమాదేవి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ ఇంతకుముందు ఇక్కడ పని చేసిన స్వరూప రాణి విద్యార్థులకు రూ.9వేలు విలువ చేసే అన్ని సబ్జెక్టుల స్టడీ మెటీరియల్‌ను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు సుదర్శన్ బాబు, సుకుమారి,అగ్గిరప్ప, మాధవి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో రాత్రుల్లో దొంగలు హల్ చల్

ఒకే రాత్రి రెండు ఇండ్లలో దొంగతనాలు

విశాలాంధ్ర-గుర్రంకొండ: గుర్రంకొండలో రాత్రుల్లో దొంగలు హల్ చల్ చేశారు. ఒకే రాత్రిలో రెండు ఇండ్లలో దొంగతనాలు చేశారు. కొత్తపేట వీధి నబీ కాలనీ నివాసం ఉంటున్న ఖాదర్ వలీ, ఎండి ఫర్హాద్ ఇద్దరు ఇండ్లల్లో నిన్న రాత్రి దొంగతనాలు కావడంతో స్థానికుల కథ మేరకు ఒకరు వివాహానికి కార్యక్రమానికి మరొకరు బంధువుల ఇంటికి వెళ్లారు.ఇండ్లలో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.ఒక ఇంట్లో 5 తులాల బంగారం, లక్ష రూపాయల నగదు, మరొక ఇంట్లో 4 గ్రాముల బంగారం,వెండి 700 గ్రాములు, , 20 వేలునగదు ఎత్తుకెళ్లినట్లు బాధ్యతులు తెలియజేశారు. వెంటనే బాధితుడు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి వాయల్పాడు సిఐ రాఘవరెడ్డి చేరుకొని విచారణ చేపట్టారు.

గుర్రంకొండను మదనపల్లి డివిజన్‌లో ఉంచాలని కలెక్టరుకు వినతి

విశాలాంధ్ర-మదనపల్లి : గుర్రంకొండను మదనపల్లి డివిజన్‌లో ఉంచాలని కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరు,సంయుక్త కలెక్టరులను గుర్రంకొండ, శేషాద్రి నాయుడు, తదితరులు విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా పీలేరు డివిజన్‌లో వేస్తే ప్రజలను అనేక ఇబ్బందులకు గురవుతామని వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టరు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అదే విధంగా పరసా అమర్ గుర్రంకొండ టమాటా మార్కెట్‌లో రైతుల వద్ద మండీల వారు అధిక దోపిడీ చేస్తున్న విషయాలపైన స్పందించిన సంయుక్త కలెక్టరు సంబంధిత అధికారులను పిలిచి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో తొట్లి ఆనంద్ రెడ్డి, బత్తులూరి వెంకటరమణ, పరసా అమర్, తదితరులు పాల్గొన్నారు.

యోధా మార్షల్ ఆర్ట్స్ విజృంభణ

విశాలాంధ్ర- పీలేరు : తిరుపతిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో పీలేరు కేంద్రంగా ఉన్న యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రతిభావంతమైన ప్రదర్శనతో గొప్ప విజయం సాధించింది. ఈ టోర్నమెంట్‌లో అకాడమీ ప్రతినిధులు చూపించిన క్రమశిక్షణ, పోరాటస్ఫూర్తి అందరి ప్రశంసలు అందుకుంది.21 మంది విద్యా ర్థుల పాల్గొన్నారు. ఈ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నుండి మొత్తం 21 మంది విద్యార్థులు కటా మరియు కూమిటే విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో పీలేరు నుండి 18 మంది, మదనపల్లె నుండి 3 మంది (గగన్, దేవాన్స్, దిశాంత్) విద్యార్థులు పాల్గొనడం

విశేషమన్నారు.

స్వర్ణ, వెండి పతకాల వర్షం కటా విభాగంలో అకాడమీ విద్యార్థులు మొత్తం 12 స్వర్ణ పతకాలు, 6 వెండి పతకాలు సాధించారు. కూమిటే (ఫైట్) విభాగంలో 10 స్వర్ణపతకాలు, 7 వెండి పతకాలు గెలుచుకుని యోధా అకాడమీకి రాష్ట్ర స్థాయిలో విశేష గౌరవం తెచ్చి పెట్టారు.

మెరిసిన విద్యార్థుల జాబితా

ఈ టోర్నమెంట్‌లో మెరిసిన విద్యార్థులు: ముదిత్ సాయి, ఆఫియా, అర్ష్, శ్వాన్, షీమా, ఫహీమ్, నఫీజ్, ప్రజ్వల్, అభిరామ్, మేఘా, లీలానంద్, చేతన, షాదాబ్, భావిష్య, హార్దిక్, తస్లీమ్, ఆయేషా, గీతిక, అలాగే మదనపల్లె నుండి గగన్, దేవాన్స్, దిశాంత్. వీరి కృషి, నిబద్ధత అకాడమీ ప్రతిష‘ను మరింత ఎత్తుకు చేర్చింది.యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు మాస్టర్ సతీశ్ యోధా, పీలేరు బ్రాంచ్ మాస్టర్ జి. ఎనాముల్ హక్ విద్యార్థులందరినీ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అలాగే విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సంక్షిప్త వార్తలు

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో సోమవారం రూ.10.33లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. టీడీపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూపేదల వైద్యవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి అమలు చేశారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి అందుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షబ్బీర్,పట్టణ అధ్యక్షులు వేమకుమార్, మండల ఉపాధ్యక్షుడు భద్ర, క్లస్టర్ ఇన్‌చార్జి మహ్మద్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, బిసి నాయకుడు దక్కా రమేష్, జబియుల్లా, ఫయాజ్, యాసిన్, అబు, షరీఫ్, భాస్కర్, అంజి పాల్గొన్నారు.

అల్లాబకాష్‌కు పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లి: ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న టీడీపి సీనియర్ నాయకుడు అల్లాబకాష్ (బక్స్)ను నాయకులు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, ఎద్దుల శేషారెడ్డి, నారాయణరెడ్డిలు సోమవారం పరామర్శించారు. ఆరోగ్య సమాచారం గురించి తెలుసుకున్నారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

నేడు కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కమలాపురం నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం స్థానిక కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు చైర్ పర్సన్ మార్పురి మేరీ అధ్యక్షతన జరగనున్నట్లు కమిషనర్ బి ప్రహ్లాద్ తెలిపారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి హాజరవుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. వైస్ చైర్మన్లు, కౌన్సిల్, కో-ఆప్షన్ సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- ప్రధానోపాధ్యాయులు మాధవి లత

విశాలాంధ్ర-సందలూరు: మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు మాధవి లత పేర్కొన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టియు) మండల శాఖకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లక్ష్మీకాంతమ్మను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటూరులో సోమవారం సన్మానం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శివశంకర్ రెడ్డి, షఫీ ఉల్లా, చలపతి నరసింహారావు, సుదర్శన్ రాజు, కిరణ్ బాబు, సుస్మిత, శైలజ,బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాలతో ఒరిగేదేమిటో.!

- నిధులు-విధులు శూన్యం..
- పడకేసిన గ్రామాల అభివృద్ధి..
- సమస్యలపై తూతూ మంత్రంగా చర్చ..
- తీర్మానాలతో సరి.. కనిపించని పరిష్కారాలు ..
- రేపు ఎర్రగుంట్ల మండల పరిషత్ సమావేశం..

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక సంస్థలు బలోపేతం కావడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని దశాబ్దాల కాలంగా అందరూ చెప్పే మాటే. ఇటీవలి కాలంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే చర్యలకు రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించడం, పాలనలో సంస్కరణల పేరిట మార్పులు తెస్తుండడంతో గ్రామపంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్ వంటివి అలంకారప్రాయంగా మారాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 1987లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మండలాల వ్యవస్థను తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మండల పరిషత్తులే ప్రధాన భూమిక పోషించేవి. మండలాధ్యక్షులు పేరిట మండల పరిషత్తు అధ్యక్షులకు గౌరవం ఉండేది. వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలు, ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసేవారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకునేవారు. అందుకు వీలుగా వీరి పరిధిలో కొంత మొత్తం నిధులు కూడా ఉండేవి. కానీ రాను రాను స్థానిక సంస్థలు ఉన్నా లేనట్లే అనే పరిస్థితికి నెట్టి వేయబడ్డాయి. రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి రాగానే స్థానిక సంస్థలకు జీవం పోస్తామని, బలోపేతం చేస్తామని, వాటి నిధులను పక్కదారి పట్టివ్వమని చెప్పడం పరిపాటిగా మారింది. కానీ ఆచరణలో అలాంటి ప్రయత్నం లేదు. సరైన రోడ్డు సౌకర్యాలు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. గ్రామాల్లో మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు వంటివి ప్రశ్నార్థకంగానే మిగిలిపోతున్నాయి. గ్రామాల్లో వైద్య సదుపాయాలు అంతంత మాత్రమే, ఎంపీటీసీ సభ్యులు తాము ఏం చేయాలో బోధపడక మౌనంగా ఉండిపోయారు. గత రెండు పర్యాయాలుగా ఎర్రగుంట్ల మండల పరిషత్తు అధ్యక్ష పదవిలో ఉన్న మూలే లక్ష్మీ దేవమ్మ ఏనాడూ గ్రామాల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ఇటీవల సర్వసభ్య సమావేశాలకు కూడా ఆమె గైర్హాజరు అవుతున్నారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షులే సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ సమావేశాలకు ప్రభుత్వ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాల్సి ఉంది. కానీ నిజానికి చాలా శాఖల అధికారులు ముఖం చాటేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో మరో మారు నామమాత్రంగా కొనసాగించేందుకు వీలుగా బుధవారం ఎర్రగుంట్ల మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరుగనుంది. పసిమి-పోతిమి అన్న చందంలా బుధవారం సమావేశం కూడా మిగలనుంది.

స్వార్థ ప్రయోజనాలను తిప్పికొడదాం..

- రాజంపేట జిల్లా కేంద్రానికి కట్టుబడి ఉన్నాం...
- జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సాధనకు ముందుకు వెళ్తాం
- రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్: చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: గత ప్రభుత్వం చేసిన తప్పిదానికి మరోసారి పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించ జేసీ నాయకులు పోరాటం చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసే నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జిలు, బూతు కన్వీనర్ లతో కలిసి జిల్లా కేంద్రంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా సాధన కోసం కలిసి మద్దతు ప్రకటిస్తామన్నారు.రాజంపేట జిల్లా అయ్యేవరకు విశ్రమించేది లేదన్నారు. న్యాయపరంగా రాజంపేట అన్ని విధాల జిల్లా కేంద్రానికి అర్హత కలిగి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ నినాదాన్ని ప్రభుత్వానికి వినిపించాలని, ప్రతి ఇంటి నుండి రాజంపేట జిల్లా కేంద్రానికి మద్దతు కావాలని పిలుపునిచ్చారు. ప్రాంతం కంటే భవిష్యత్ తరాల బాగు కోసం కలిసి నడవాలని, గతంలో చేసిన కుట్రలను ఈసారి భగ్నం చేయాలన్నారు. స్వార్థ రాజకీయాలను పక్కనపెట్టి ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తరిగోపుల లక్ష్మీనారాయణ, సంభావు వెంకటరమణ, ప్రభాకర్, రవీంద్ర, పూల భాస్కర్, వర్గిపోయిన సుధాకర్ బాబు, మేడికొండ రవికుమార్ నాయుడు, దగ్గుబటి సుబ్రహ్మణ్యం నాయుడు, సంజీవరావు, తలిశెట్టి రమేష్, నాయక్, బానినేని వెంకటేశ్వర్లు నాయుడు, టీ సంజీవరావు, నాగినేని నాగేశ్వరరావు నాయుడు, తల్లపునేని శ్రీనివాసులు నాయుడు, గల్లా సుధాకర్, పల్లిశెట్టి సుబ్రమణ్యం, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పరుశురాం, టిఎన్ఎస్ఎఫ్ శివ, రాంనగర్ నరసింహ పాల్గొన్నారు.

సమస్యలు సత్వర పరిష్కారం

విశాలాంధ్ర-అట్లూరు: మండలంలో రెవెన్యూ సమస్యలపై వివిధ రెవెన్యూ గ్రామాల పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక అట్లూరు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష మాట్లాడారు. రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఇంచార్జ్ తాసిల్దార్ శిరీష ఆదేశించారు. ఎంఆఓ విలియం రాజు, వీఆర్వోలు గంగమ్మ, వెంకట సుబ్బమ్మ, నాని, సుబ్బన్న, దొరబాబు, సర్వేయర్ శ్రీనివాసులు, నరేష్ బండయ్య పాల్గొన్నారు.

శ్రీరామాలయానికి ప్రభుత్వ నిధుల మంజూరు

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలం కొండూరు గ్రామ పరిధి మహమ్మద్ దాయ పల్లి గ్రామంలో నిర్మించబోయే శ్రీ రామాల యానికి ప్రభుత్వం 34 లక్షలు నిధులు మంజూరు చేసిందని అలాగే చౌట్లపల్లి గ్రామంలో నిర్మించబోయే శ్రీరామాలయానికి 34 లక్షలు నిధులు రెండు దేవాలయాల నిర్మాణాల కొరకుమొత్తం 68 లక్షలు నిధులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని నిధులు మంజూరుకు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కృషి చేశారని అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి తెలిపారు. గ్రామ ప్రజల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు. టెండర్ ప్రక్రియ ప్రారంభమై, త్వరలో నిర్మాణ పనులు మొదలవుతాయని చెప్పారు. గ్రామ పెద్దలు, దేవదాయశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజంపేట జిల్లా కేంద్రం కొరకు రాజీనామాలకు సిద్ధపడ్డ సర్పంచులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని లేనిపక్షంలో సర్పంచులు తమ పదవులకు రాజీనామా చేసి ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సోమవారం సర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దార్ల చంద్రశేఖర్,మండల అధ్యక్షులు నాయని హరిక ఉషా?రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం వీరి ఆధ్వర్యంలో తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్ కు, ఎంపిడిఓ ఆర్ నాగిరెడ్డి కి సర్పంచులు అందరూ కలిసి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలి లేదా రైల్వేకోడూరు ను కడప జిల్లాలో గానీ, తిరుపతి జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు.వివిధ పనులమీద రాయచోటి కి పోయిరావాలంటే రవాణా సౌకర్యాలు సక్రమంగా లేవన్నారు.రాత్రి అయితే రాయచోటి నుంచి కోడూరుకు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమయానికి బస్సు సౌకర్యం లేదన్నారు.రైలు సౌకర్యం అసలే లేదన్నారు. రవాణా సౌకర్యం లేక వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,మహిళా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.బ్రిటిషు కాలంనాటి నుంచి రాజంపేట సబ్ కలెక్టర్ కేంద్రంగా కొనసాగుతుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా కొనసాగుతుందన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు రాజంపేట కు ఉన్నాయన్నారు. సర్పంచులు కారుమంచి సంయుక్త,దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు,ఆనాల చంగల్ రెడ్డి,బుడిగి శివయ్య,కోటగుండ్ల గోపి, రామకృష్ణ?, ఆర్వీ రమణ, మావిళ్ల శివయ్య, కొన్సెట్టి సుబ్రమణ్యం తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

నేడు ఆర్‌సిపి 10వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాయలసీమ అభివృద్ధి కోసం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, ఈ పది సంవత్సరాలు రాయలసీమ అభివృద్ధి కోసమే పని చేసిందని, భవిష్యత్తు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టనుందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆర్సిపి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్సీయు రాష్ట్ర కార్యదర్శి సిద్ది రామయ్య, ఆర్‌సిపి నగర కార్యదర్శి మక్బుల్ భాష, కార్యదర్శి వర్గ సభ్యులు మదగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు పాల్గొన్నారు.